


మేము సైతం సిద్ధం: కార్యకర్తల ఉత్సాహం




చెట్టంత అభిమానం



సీఎం జగన్‌ను చూసి కార్యకర్తల ఆనందం



వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్యను ప్రజలకు పరిచయం చేస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



కొండంత అభిమానం: జననేతను చూసి కేరింతలు కొడుతున్న జనం



జయహో..జగనన్న

కళ్యాణదుర్గం.. ఫ్యాన్ ప్రభం'జనం'..ఎటు చూసినా జనం.. అభిమానం అనంతం.. ఊరంతా ఉప్పెనై హోరెత్తింది.. మండే ఎండను సైతం లెక్క చేయకుండా..మనమంతా సైనికులం.. అంటూ కదం తొక్కారు..జయహో జగన్.. జైజై జగన్ అంటూ నినదించింది.. గురువారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సభకు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుంచి స్వచ్ఛందంగా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు, చిన్నా పెద్దా తేడాలేకుండా పెద్ద ఎత్తున తరలివచ్చారు. వైఎస్సార్‌సీపీ ఎన్నికల ప్రచార పాటలతో ప్రతి ఒక్కరిలోనూ ఉత్సాహం రెట్టింపయ్యింది. ప్రతి హృదయం..అభిమానంతో నిండింది..జననేత జగన్ మోహన్ రెడ్డిని చూశామని సంబరపడింది..ఆయన ప్రసంగం విన్నామని పులకించింది.

– సాక్షి బృందం:



మిద్దెలెక్కిన అభిమానం



అదిగో జగన్ మామ:

సీఎం జగన్‌ను కలిసిన నాయకులు










హెలిప్యాడ్ వద్ద సీఎం జగన్‌కు స్వాగతం పలుకుతున్న వైఎస్సార్ సీపీ నాయకులు



హెలిప్యాడ్ వద్ద బారులుదీరిన జనం

సీఎం జగన్ సభకు హాజరైన పార్టీ నేతలు

కళ్యాణదుర్గం: కళ్యాణదుర్గంలో జరిగిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సభకు పార్టీ శ్రేణులు భారీగా తరలివచ్చారు. గురువారం కళ్యాణదుర్గంలో నిర్వహించిన రోడ్ షోకు వేలాదిగా పార్టీ శ్రేణులు హాజరయ్యారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సభకు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ ఎల్‌ఎం ఉమాదేవి, మున్సిపల్ చైర్మన్ రాజ్‌కుమార్, వైస్ చైర్మన్ జయం ఫణి, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఎల్‌ఎం మోహన్‌రెడ్డి, మాజీ ఏడీసీసీ బ్యాంక్ చైర్మన్ పామిడి వీరాంజనేయులు, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ రఘునాథ్‌రెడ్డి, సీనియర్ నాయకులు తిమ్మరాయుడు, మహిళా నాయకురాలు శివబాల, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి చామలూరు రాజగోపాల్, దిశ ప్రొటెక్షన్ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షురాలు చందనా శివాజీ, ఎంపీపీలు మారుతమ్మ, చంద్రశేఖర్ రెడ్డి, తిమ్మరాజమ్మ, లక్ష్మీదేవి, కమలాక్షి, జెడ్పీటీసీలు బొమ్మన్న, మంజునాథ్, రాధాస్వామి, ప్రభావతి, గుద్దెళ్ల నాగరాజు, మండల కన్వీనర్లు సర్వోత్తమ, గోపారం శ్రీనివాసులు, సత్యనారాయణ శాస్త్రి, బాలరాజు, శివన్న యాదవ్, బసవరాజు, సర్పంచులు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, జేసీఎస్ కన్వీనర్లు ఆంజనేయులు, గంగాధర్, రాము, సీనియర్ నాయకులు సుధీర్, రామాంజనేయులు తదితరులు హాజరయ్యారు.

ఈ ఎన్నికలు..నీతికి, అవినీతికి మధ్య పోటీ



ప్రచారంలో పాల్గొన్న ప్రజలు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు

- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు

రాయదుర్గం: ప్రస్తుతం జరిగే ఎన్నికలు నీతికి, అవినీతికి మధ్య పోటీ అని ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి అన్నారు. గురువారం రాత్రి డీ హీరేహాళ్ మండలంలోని మలపనగుడి, సిద్దాపురం, సిద్దాపురం తండా గ్రామాల్లో నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు పామిడి వీరాంజనేయులు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఎం వన్నూర్‌స్వామి, మార్కెట్‌యార్డ్ చైర్మన్ భోజరాజ్‌నాయక్, మైనార్టీ నాయకుడు రహంతుల్లా, సర్పంచ్ రుద్రేష్‌తో కలిసి ప్రచారం చేశారు. ఆయా గ్రామాల్లో మెట్టు గోవిందరెడ్డి మాట్లాడారు. టీడీపీ నాయకులు మీవద్దకొస్తే ఓటెందుకు వేయాలో నిలదీయాలని అన్నారు.

దోపిడీనే కాలవ శ్రీనివాసులు విజన్ ..

టీడీపీ అధినేత చంద్రబాబు ది ఓ ఎత్తయితే, ఆ పార్టీ అభ్యర్థి కాలవ శ్రీనివాసుల దోపిడీ మరో ఎత్తు అని మెట్టు గోవిందరెడ్డి అన్నారు. 2014 ఎన్నికల్లో రాయదుర్గం ప్రజలు గెలిపించినా, కాలవ నియోజకవర్గ అభివృద్ధికి చేసిందేమీలేదన్నారు. తన ఐదేళ్ల పాలనలో ఇసుక, మట్టి, నీరు–చెట్టు, కాంట్రాక్ట్ పనుల్లో పర్సెంటేజీలు దండుకునేందుకే సమయం సరిపెట్టేశారన్నారు. అవినీతిని సాక్షాత్తూ 'ఈనాడు' లోనే మంత్రి ఇలాకాలో కంత్రీల కులాసా' అంటూ పెద్ద అక్షరాలతో ప్రచురించారని గుర్తు చేశారు. కాలవ దోపిడీ ఏ స్థాయిలో సాగిందో తాము ప్రత్యేకంగా చెప్పనక్కరలేదన్నారు. మళ్లీ ఎన్నికలొచ్చాయని మంచి చేస్తానని ప్రజల్లోకి వస్తున్నాడన్నారు. ప్రజలు ఆలోచించి తీర్పు ఇవ్వాలన్నారు. రాష్ట్రానికి వైఎస్ జగన్ లాంటి సమర్థవంతమైన సీఎం ఉంటేనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమన్నారు. ఊరూరా రాత్రయినా ప్రచారంలో ప్రజలు చూపుతున్న ఆదరాభిమానాలు ఎన్నటికీ మరచిపోలేనన్నారు. రూ.42 కోట్లతో చేపట్టిన శ్రీరామరెడ్డి తాగునీటి పథకం పనులు పూర్తయ్యేలా కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, మండల సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

'దుర్గం' లో 'కాలవ'కు ఎదురుగాలి

రాయదుర్గం: రాయదుర్గంలో టీడీపీ అభ్యర్థి కాలవ శ్రీనివాసులుకు ఎదురుగాలి తగులుతోంది. టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలోకి చేరికలు కొనసాగుతున్నాయి. గురువారం డీ హీరేహాళ్ మండలంలోని పూలకుర్తికి చెందిన హేమంత్‌రాజ్, హనమంతరెడ్డి, బీసీసెల్ మండల అధ్యక్షుడు చంద్ర, తిప్పేస్వామి ఆధ్వర్యంలో టీడీపీ కి చెందిన 12 కుటుంబాలు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి సమక్షంలో చేరారు. టీడీపీ నాయకులు గంగాధర, అంజిని, జయన్న, రమేష్, గవిశిద్దా, వెంకటరమణ, లోకేష్, మురళి, శివ, భీమప్పతోపాటు అనుచరులను మెట్టు గోవిందరెడ్డి పార్టీలోకి చేర్చుకున్నారు. పట్టణంలోని 18వ వార్డుకు చెందిన వడ్డే శ్రీనివాసులు ఆధ్వర్యంలో మెట్టు సమక్షంలో 17 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరాయి. టీడీపీని వీడుతున్న నగేష్, తిమ్మప్ప, వడ్డే హనుమంత, ఈరన్న, శ్రీనివాసులు, మంజునాథ, అనంద, రవికుమార్, చిన్న తిమ్మప్ప, వడ్డే శ్రీనివాసులు, గోపాల్, రాజేష్, వడ్డే తిమ్మప్ప, వడ్డే ఆంజనేయులు, వీరభద్ర, నాగరాజు, హనుమప్పలకు మెట్టు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.



మెట్టును కంబళితో సన్మానిస్తున్న పూలకుర్తి నాయకులు



పార్టీలో చేరిన 18వ వార్డు నాయకులతో మెట్టు

ఆకట్టుకున్న మహిళా కార్యకర్తలు

కుందుర్పి: మండంలోని తెనగల్లుకు చెందిన మహిళా కార్యకర్తలు కళ్యాణదుర్గంలో గురువారం జరిగిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సిద్ధం సభకు వైఎస్సార్‌సీపీ రంగు చీరలు ధరించి తరలివచ్చారు. ఒకే రకం చీరలతో పెద్ద సంఖ్యలో వచ్చిన మహిళలు సభలో ఆకర్షణగా నిలిచారు. కుందుర్పి, కెంచంపల్లి, జంబుగుంపల, మలయనూరు, బసాపురం తదితర పంచాయతీల నుంచి మహిళలు సీఎం సభకు వందల సంఖ్యలో వెళ్లారు.

భారీగా పట్టుబడిన కర్ణాటక మద్యం

రాయదుర్గం: మండలంలోని పల్లేపల్లి సమీపంలో ద్విచక్ర వాహనంపై నాలుగు బాక్సుల్లో 384 టెట్రా ప్యాకెట్ల మద్యం పట్టుంది. ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు సెబ్ సీఐ మురళీమోహన్ తెలిపారు. కొత్తపల్లి సమీపంలో జరిగిన దాడుల్లో టీవీఎస్‌పై 1,920 టెట్రా ప్యాకెట్లు తీసుకెళ్తూ మరో వ్యక్తి పట్టుబడ్డాడని తెలిపారు.

జోరుగా వైఎస్సార్‌సీపీ ఎన్నికల ప్రచారం

కణేకల్లు: మండలంలోని పెనకలపాడులో మాజీ ఎంపీటీసీ రమణారెడ్డి, సర్పంచు రామాంజనేయులు, వైస్ సర్పంచు అనిల్‌కుమార్, నాయకులు గుండ్లపల్లి ఎర్రిస్వామి, పెన్నోబలేషుతోపాటు పలువురు గురువారం ఇంటింటా ప్రచారం చేశారు. కణేకల్లులో వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ టీ.కేశవరెడ్డి, మండల జేసీఎస్ కన్వీనర్ హనుమంతరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు గొల్ల వెంకటేశులు, ఆదిసద్గురు చంద్రశేఖర్‌రెడ్డి, అజ్మతుల్లా, పెద్దదేవర నబీషాలు ఎన్నికల ప్రచారం చేశారు. గరుడచేడులో మాజీ ఎంపీపీ ఆలేరి రాజగోపాల్‌రెడ్డి, సొల్లాపురంలో సర్పంచు భాస్కర్‌రెడ్డి, ఎన్.హనుమాపురంలో పీఏసీఎస్ అధ్యక్షుడు పైనేటి తిమ్మప్పచౌదరి, గోపులాపురంలో సర్పంచు ప్రకాష్‌చౌదరి ఆధ్వర్యంలో ప్రచారం చేశారు.



పెనకలపాడులో ఇంటింటా ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

వైఎస్సార్‌సీపీలో చేరిక

శెట్టూరు: మండలంలోని మల్లేటిపురానికి చెందిన టీడీపీ కార్యకర్త గోవిందప్ప వైఎస్సార్‌సీపీలో గురువారం చేరాడు. మండల మాజీ కన్వీనర్ సోమనాథ రెడ్డి గోవిందప్పకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. మహాబలి, చెవుల కిష్టప్ప, నాయకులు సిద్దలిగప్ప, కిష్టప్ప, చౌడప్ప, గురు తదితరులు పాల్గొన్నారు.



పార్టీ కండువా కప్పుతున్న మాజీ మండల కన్వీనర్ సోమనాథ రెడ్డి